సామాన్యుడి ఆయుధం

తెలంగాణ ప్రభ

మంగళవారం, ఏప్రిల్ 09, 2024

డిజిటల్



తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సిరిసిల్ల నేత కార్మికులకు అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికుల విషయంలో శవ రాజకీయాలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ కుటిల రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నేత కార్మికుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 12 శాతం జీఎస్టీ విధించి వేధించడం తప్ప చేసింది ఏమి లేదని అన్నారు. స్థానిక ఎంపీగా బండి సంజయ్ కుమార్ కు కనీసం మాట్లాడే అర్హత కూడా లేదని మండిపడ్డారు. సిరిసిల్లకు రావలసిన అపరాల్ పార్క్ వరంగల్ తరలిపోతుంటే కనీసం స్పందించలేదని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి 270 కోట్ల బకాయిలు ఉంచిన స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు చేసిన పాపం కారణం కాదా అని ప్రశ్నించారు. స్థానిక నేత కార్మికులు రాజకీయ పార్టీల కుటిల నీతి ని అర్థం చేసుకోవాలని కోరారు . జీవో నంబర్ ఒకటి ద్వారా సిరిసిల్ల నేత కార్మికులకు ఏడాది మొత్తం పని కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని అన్నారు. వస్త్ర పరిశ్రమకు ఉన్న బకాయి లను కూడా త్వరలో అందేలా చూస్తామనితెలిపారు. సిరిసిల్లలో పరిస్థితులను పునరుద్ధరించేందుకు చర్య లు తీసుకుంటామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు దూరం చేసేందుకు చేస్తున్న కుట్రల్లో నేతన్నలు బలికావద్దన్నారు. సమావేశంలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్‌రెడ్డి, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్య నారాయణ గౌడ్, కాముని వనిత, వెలుమల స్వరూప, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్ పాల్గొన్నారు.

## నేతన్నలు అధైర్య పడొద్దు..

# అండగా ఉంటాం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- శవాలపై రాజకీయాలు చేయొద్దంటూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులపై ఆగ్రహం
- సంవత్సరం అంతా నేతన్నలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా



తెలంగాణ ప్రభ
పాఠకులకు, ప్రజలకు,
శ్రేయోభిలాషులకు,
మిత్రులకు
క్రోధినామ
సంవత్సర
శుభాకాంక్షలు




రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..

ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342

సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ



## సుంకిని, సొంపూర్ గ్రామాల్లో రాళ్ల వర్షం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** ఉమ్మడి కోటగిరి మండలాలలో ఉరుములు మెరుపులతో భారీ రాళ్ల వర్ష పడడంతో రైతులు భయంతో వడ్ల కుప్పల వద్దకు మొక్కజొన్న కుప్పల వద్దకు పరుగులు తీశారు. రైతులు పండించిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో నత్త నడకగా సాగుతుందని ఆవేదన చెందుతున్నారు. పండించిన ధాన్యం సకాలంలో కొనుగోలు కేంద్రాలలో కాటాలు జరిగినచో వడగళ్ల వర్షం నుండి నష్టం జరగకుండా ఉండేదని రైతులు అంటున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని గాజులరామారంలోని తన కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు మర్యాద పూర్వకంగా కలిశారు. పలువురు కాలనీల్లో నెలకొన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి, తక్షణమే ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థికసాయం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని రచ్చ గల్లిలో సోమవారం బాగిర్తి సావిత్రి భర్త మృతి చెందడంతో ఆమె కుటుంబానికి తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అంత్యక్రియల కోసం నగదును ఆర్థిక సహాయం రూపంలో అందజేశారు. ముదిరాజ్ కుల పెద్దలు భీమా సాయి రెడ్డి కప్ప సంతోష్ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యువసేన నిర్వాహకులు తెల్ల రవికుమార్, సభ్యులు పెద్దకాపు శ్రీకాంత్, పప్పుల యోగేష్, హరి ప్రీత్ ముదిరాజ్ కులస్తులు ఉన్నారు.

# సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో గర్భిణుల నమోదు, ప్రసవాలు, ఎనీమియా కేసు గుర్తింపు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో సోమ వారం సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో గత నెలలో ఎన్ని సీజేరియన్లు చేశారో అడిగి తెలుసుకున్నారు. 100 శాతం సీజేరియన్లు చేసే ప్రైవేట్ దవాఖానలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, అక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు చేస్తున్న వైద్య పరీక్షల పై ఆరా తీశారు. జిల్లా ఎంత మంది విద్యార్థినులు ఎనీమియా సమస్యతో బాధపడుతున్నారు? వారికి ఎలాంటి వైద్యం, మందులు అందిస్తున్నారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారిని నిత్యం పర్యవేక్షించాలని, మరోసారి వైద్య పరీక్షలు చేసి, నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా గర్భిణుల స్కానింగ్, అబార్షన్లు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి.గౌతమి, జిల్లా వైద్యాధికారి డా.సుమన్ మోహన్ రావు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ డా.సంతోష్, జిల్లా ఉప వైద్యాధికారులు డా. శ్రీరాములు, డా.రజిత, పర్యవేక్షకులు డా. మురళీధర్ రావు, డా. మహేష్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్లు నయీం జహా, ఉమా, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పనులు గుర్తించాలి


- కలెక్టర్ అనురాగ్ జయంతి
- అమ్మ ఆదర్శ పాఠశాలల పై సమీక్ష

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులను క్షేత్రస్థాయిలో గుర్తించిన తరువాతే ముందుకు వెళ్లాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో నీటి పారుదల, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ అధికారులు, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా కమిటీలు ఏర్పాటు, జాతీయ బ్యాంక్ లలో ఖాతాల ఓపెనింగ్ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపిక చేసిన స్కూల్ లలో విద్యుత్, తాగునీటి సరఫరా, టాయిలెట్ ల మరమ్మత్తు ఇతర చేపట్టాల్సిన పనులను కమిటీ సభ్యులు, స్కూల్ హెచ్ఎం ఇతర అధికారులు కలిసి పరిశీలించాలని సూచించారు. అనంతరం ఆయా పనులను స్కూల్స్ ప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులపై ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జెడ్పీ సీఈవో ఉమారాణి, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ డీఈ అనిత సింగనాథ్, డీఈఈ రమేష్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి, పీఆర్ ఈఈ సూర్య ప్రకాష్, ఆర్ అండ్ బీ ఈఈ శ్యామ్ సుందర్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఆయా మండలాల ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

### ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఉద్యోగులు

## ఇబ్బందుల్లో ఖాతాదారులు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని యూనియన్ బ్యాంకు లో బ్యాంకు సమయం లో ఉద్యోగులు వినియోగదారుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఉద్యోగుల పిల్లలను బ్యాంకు కు తీసుకురావడమేంటాని ఖాతాదారులు ప్రశ్నిస్తే 'మా ఇష్టం.. మీకు ఇష్టం వచ్చింది చేసుకోండి' అని అంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. బ్యాంక్ లోన్ల కోసం తమ ఖాతాకు సంబంధించిన స్టేట్మెంట్ రికార్డులను కానీ , నో ద్యూ సర్టిఫికెట్లను గానీ అవసరం ఉందని అడుగుతే జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఆన్లైన్లో అప్లై చేసి తీసుకోండి అని సమాధానం చెబుతూ దాట వేస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కష్టమర్లకు అందుబాటులో ఉండాల్సిన ఉద్యోగులు అందుబాటులో లేకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారన్నారు. ఉన్నత అధికారులు స్పందించాలని ఖాతాదారులు కోరుతున్నారు. అధికారుల వ్యవహారంపై తనిఖీలు చేసి చర్య తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయం పై బ్యాంకు మేనేజర్ శ్రావన్ ను వివరణ అడుగగా తన ఆరోగ్యం రీత్యా సెలవులో ఉన్నానంటూ ఆ విషయం తనకు తెలియదని వివరణ ఇచ్చారు.



## నల్లపోచమ్మ జాతర ఏర్పాట్లు పూర్తి



**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని వడ్డేపల్లి లో శ్రీ నల్ల పోచమ్మ జాతర ఉగాది రోజున జాతరకు ఏర్పాట్లు పూర్తి రెండు రోజులు పాటు జరగబోయే అమ్మ వారికి పూజలు 9న ఉగాది పర్వదిన శ్రీ కోతి నామ సంవత్సరానికి పురస్కరించుకొని వడ్డేపల్లి లో అమ్మవారి జాతర నిర్వహించడం ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ 9న ఉగాది పర్వదిన శ్రీ కోదినామ సంవత్సరాని పురస్కరించుకొని వడ్డేపల్లిలో అమ్మవారి జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ జాతర గత 50 సంవత్సరాల నుండి కొనసాగుతుందని వారు తెలిపారు ఈ రెండు రోజులు జరగబోయే జాతర కు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు అనంతరం మహిళలు బోనాలు గండ జ్యోతులతో అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు అన్నారు రాత్రి ఒగ్గు కథ తో మొదటి రోజు ముగిస్తుంది ఇక రెండవ రోజు అమ్మవారికి ఉదయాన్నే మేకపోతులను కోడిపుంజులను అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొంటారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి



- సిరిసిల్ల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి,
- అదనపు కలెక్టర్ పూజారి గౌతమి
- స్వీప్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో 2కే రన్

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** అర్హులైన వారందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సిరిసిల్ల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి పిలుపు నిచ్చారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు (స్వీప్ SYSTAMTIC VOTER EDUCATION AND ELECTRORAL PARTICIPATION) ఆధ్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం ఐ ఓట్ ఫర్ ష్యూర్ పేరిట 2కే రన్ ను అంబేద్కర్ చౌరస్తా నుంచి బతుకమ్మ ఘాట్ వరకు చేపట్టగా, సిరిసిల్ల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జెండా ఊపి రన్ ను అదనపు కలెక్టర్ ప్రారంభించి, మాట్లాడారు. భారత రాజ్యాంగము కల్పించిన ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సిరిసిల్ల ఆర్డీఓ రమేష్ మాట్లాడారు. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ (VHA) లో అందుబాటులో ఉన్న సేవలు, ఓటు హక్కు నమోదుకు అర్హత వయసు, ఆన్లైన్, ఆఫ్ లైన్ లో ఓటు హక్కు ఎలా నమోదు చేయాలి, ఫారం నెంబర్ 6 వినియోగం, ఈ ఏడాది 31వ మార్చి తేదీ వరకు 18 సంవత్సరాల నిండిన వారు ఓటును నమోదు చూసుకోవాలని సూచించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో గ్రామాలు, పట్టణాల్లో ఓటు హక్కు వినియోగించు కునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు. యువత కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ 2 కే రన్ లో సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ షరీఫ్ మోహినొద్దిన్, మున్సిపల్ కమిషనర్ లావణ్య, స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టె శ్రీనివాస్, జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారి రాందాస్, పెన్షన్ ఏపీఓ పాపారావు, సిరిసిల్ల నియోజక వర్గంలోని పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు ఉన్నారు.




## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కేవీ రాష్ట్ర నాయకుడు రవిసింగ్?

**అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం**



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** బీఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం, బీఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడిగా ఉన్న రవి సింగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుండి తన చూపు కాంగ్రెస్ వైపు మళ్ళింది కార్మికులకు అండగా ఉండాలంటే పార్టీ మారి కార్మికులకు మరిన్ని సేవలు చేయాలని ఆయన ఆశిస్తున్నట్టు సమాచారం త్వరలో బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతారని జోరుగా ప్రచారం జరుగుతుంది. తన అనుచరులతో మాట్లాడి నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం అనుచరులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరితే భవిష్యత్తులో కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా వారి సమస్యను పరిష్కరించవచ్చని అభిప్రాయంలో ఉన్నట్లు అనుచరులు చెబుతున్నారు. భవిష్యత్తులో పార్టీని వీడతారో లేదో వేచి చూద్దామని కొంతమంది అనుచరులు తెలిపారు. మొత్తానికి రవి సింగ్ పార్టీ మారతారని జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో జోరుగా ప్రచారం జరుగుతుంది.



## చొప్పరి రామచంద్రకి సన్మానం

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా చొప్పరి రామచంద్రం రెండోసారి ఎన్నుకయ్యారు. ఈ సందర్భంగా అనంతరం గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ మత్స్యకారులు చేపల వేటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలి ఈదురు గాలులు వచ్చినప్పుడు తగు జాగ్రత్త తీసుకోవాలి మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు చెరువులో ఉష్ణోగ్రత తీవ్రంగా ఉండటం వలనఎక్కువ ఎండలు కొడుతున్నాయి కాబట్టి చెరువులలో కుంటలలో చేపలు పట్టుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రామచంద్రం కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పరి రాజయ్య, గరిగే లక్ష్మీనారాయణ, చొప్పరి ఎల్లయ్య, గారిగే సత్యనారాయణ, కుమ్మరవేణి రవి, మద్ది రమేష్, చొప్పరి లక్ష్మీనర్సు, గరిగే రవీందర్, అనంతారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## బీబీపాటిల్ చేసిన అభివృద్ధి శూన్యం

### సీపీఐ నాయకుల విమర్శ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పాత్రికేయుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ. ...జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి బీబీ పాటిల్ చేసిన అభివృద్ధి పనులు శూన్యమని అన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉన్న టీఆర్ఎస్ కు ఆనాడు ప్రజలు అవకాశం కల్పించిన సందర్భంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కొరకై ప్రజలు బిబి పాటిల్ కు రెండుసార్లు అవకాశం ఇస్తే ఆయన తన వ్యాపారాలు పెంచుకోవడం కోసం గడిచిన 10 సంవత్సరాలు పని చేశాడని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేసింది శూన్యమే అన్నారు. ప్రస్తుతం రానున్న పార్లమెంటు ఎన్నికలలో దేశంలో ఇండియా కూటమికి ప్రజలు పట్టం కడతారని జహీరాబాద్ నియోజకవర్గ ఇండియాకూటమీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు జహీరాబాద్ ఓటర్లు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ పార్టీగా కోరుతున్నామని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్, సిపిఐ మండల నాయకులు నల్లగంగాధర్, నాయకులు ఎం. తుకారం, శంకర్, లతీఫ్, శీను, హంగిర్గ మనోజ్, విష్ణు,రాజామణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## నీటిని పొదుపుగా వాడుకోవాలి

**సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** వేసవికాలంలో నీటి కొరత ఉండకుండా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ మరో బెంగళూరు కాకూడదని, సామాజిక కార్యకర్త పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో సాధారణంగా నీటి కొరత ఏర్పడుతుంది కానీ ఈసారి మరీ ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సోమవారం సూరారం లోని నార్త్ సిటీ స్కూల్ లో నీటిని ఏ విధంగా పొదుపు చేయాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో నీటిని పొదుపుగా వాడుతామని భవిష్యత్తులో నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరము తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో నార్త్ సిటీ స్కూల్ యజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.